నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 1 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 1, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES




## పారిశ్రామిక నగరిలో ఐటీ టవర్, ఇండస్ట్రియల్ పార్క్

నేడు రామగుండంలో మంత్రి కేటీఆర్ భూమిపూజ

..మధ్యపేజీలో



రామగుండంలో ముస్తాబవుతున్న జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం



రాంపూర్‌లో పాదయాత్రగా వస్తున్న మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు

## రూ.వెయ్యి కోట్లతో నగరాభివృద్ధి

- సమైక్య పాలనలో ఒక్క రూపాయి ఇవ్వలే
- కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్‌ఫ్రంట్‌తో పర్యాటక శోభ
- మంత్రి గంగుల కమలాకర్ ● కరీంనగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ ● కోతిరాంపూర్ చౌరస్తా నుంచి గిద్దెపెరుమాండ్ల ఆలయం వరకు పాదయాత్ర

..IVలో

ఉమ్మడి పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నయా పైసా ఇవ్వలేదు. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో రూ. వెయ్యి కోట్లు ఇచ్చారు. ఈ నిధులతో అంతర్గత రహదారులు వేశాం. డ్రైనేజీలను అభివృద్ధి చేసినం. తెలంగాణ రాక ముందు నగరం ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉన్నది ప్రజలు గమనించాలి. ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దు. ఆలోచించి పనిచేసే పార్టీని ఆదరించాలి.

- మంత్రి గంగుల కమలాకర్

# ప్రగతి పండుగకు యువసారథి

- రామగుండం, పెద్దపల్లిలో పర్యటన
- ₹360 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఐటీ టవర్, ఇండస్ట్రియల్ పార్కుకు అంకురార్పణ
- దశాబ్ది ప్రగతి, ప్రగతి నివేదన సభలకు హాజరు
- పూర్తయిన ఏర్పాట్లు
- సిద్ధమైన సభా వేదికలు
- గులాబీమయంగా పట్టణాలు

..వివరాలు 2లో

## నేడు పెద్దపల్లి జిల్లాకు మంత్రి కేటీఆర్

యువ సారథి, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ ఆదివారం పెద్దపల్లి జిల్లాకు రానున్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, మండలి చీఫ్ విప్ భానుప్రసాదరావు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని, ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి పర్యటించనున్నారు. మొదట రామగుండం నియోజకవర్గంలో ₹210 కోట్ల పనులకు, పెద్దపల్లిలో ₹150 కోట్ల పనులకు అంకురార్పణ చేయనున్నారు. ఖురూజ్‌కమ్మీ భూములకు సంబంధించి 600 మంది పెద్దంపేట్, రాయదండి ప్రజలకు హక్కు పత్రాలు అందిస్తారు. 58, 59,76 జీవోల ద్వారా లబ్ధిదారులకు ఇంటి పట్టాలు, ఆసరా పింఛన్లు, గృహలక్ష్మి ప్రొసీడింగ్స్, దళితబంధు, మైనార్టీ బంధు చెక్కులు పంపిణీ చేస్తారు. ఆయాచోట్ల సభల్లో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించనుండగా, మంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

- పెద్దపల్లి, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ)

# విజయం మనదే

వేములవాడలో బీఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న బి వినోద్ కుమార్









- మనమందరం బీఆర్ఎస్ కుటుంబసభ్యులం
- సమన్వయంతో ముందుకెళ్దాం
- కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూద్దాం
- చల్మెడను అఖండ మెజార్టీతో గెలిపిద్దాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- వేములవాడలో ముఖ్య కార్యకర్తల సమావేశం
- వేములవాడ గడ్డ..బీఆర్ఎస్ అడ్డా : ఎమ్మెల్యే చెన్నమనేని
- రమేశ్‌బాబు అడుగుజాడల్లోనే ముందుకెళ్తా : వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు
- గులాబీ జెండా ఎగురవేద్దాం : బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

బీఆర్ఎస్ కంచుకోట అయిన వేములవాడలో కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకుసాగితే అఖండ విజయం మనదేనని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ ఉద్ఘాటించారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అధ్యక్షతన శనివారం వేములవాడలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించగా, వినోద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీలో నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకులు ఉండడం మన పార్టీ అదృష్టమన్నారు. మనమంతా కలిసికట్టుగా పనిచేద్దామని, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకువస్తున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

..IVలో

- రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ)/ వేములవాడ



స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో బెలూన్లు ఎగురవేస్తున్న కరీంనగర్ కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్, ఒలింపిక్స్ అసోసియేషన్ నాయకులు

## కరీంనగర్‌లో క్రీడా సందడి

- అట్టహాసంగా రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు
- 33 జిల్లాల నుంచి 1200 మంది క్రీడాకారులు, కోచ్‌లు, అఫీషియల్స్ హాజరు ● మొదటిసారిగా ఫొటో ఫినిష్ టెక్నాలజీతో పోటీల నిర్వహణ ● నేటితో ముగియనున్న పోటీలు ● ప్రతిభ చాటితే సౌత్‌జోన్‌కు ఎంపిక

..IVలో

## అభివృద్ధిని చూడండి

- సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించండి
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

..12లో